క్లుప్తంగా

రైతుల పక్షపాతి సీఎం జగన్



ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న కృష్ణదాస్

జలుమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. యలమంచిలి గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. విత్తన దశ నుంచి పంట విక్రయించే వరకూ అన్ని రకాలు సేవలు ఆర్‌బీకేల్లో అందిస్తున్న గొప్ప నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సర్పంచ్ మెండ రవికుమార్, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి విఠలరావు, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, పార్టీ నాయకుడు వాన శ్రీనివాసరావు ఉన్నారు.

170 మందికి వైద్య పరీక్షలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నరసన్నపేట: కంబకాయలోని జెడ్పీహెచ్ స్కూల్లో ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 170 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు వీఆర్వో పాగోటి రేవతి తెలిపారు. కలాం నంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జెమ్స్ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించామన్నారు. కార్డియాలజిస్ట్ మర్రి దయాకర్, సొసైటీ సభ్యులు అప్పలనాయుడు, నరేంద్ర, మొఖలింగం, జగదీష్ ఉన్నారు.

పన్నుల వసూలు వేగవంతం



కార్యదర్శులతో సమీక్షిస్తున్న డీపీవో ఐవీ రమణ

హిరమండలం: పన్నుల వసూలును వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఐవీ రమణ సూచించారు. హిరమండలం మేజర్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంటి, ఆస్తి పన్ను వసూలు ప్రక్రియపై సిబ్బంది ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. లక్ష్యం మేరకు వసూలును సకాలంలో పూర్తిచేయాలన్నారు. పంచాయతీ విస్తరణ అధికారి, మేజర్‌పంచాయతీ ఈవో నర్సింగరావు పాల్గొన్నారు.

ఆస్తులను పరిరక్షించాలి



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ఆమదాలవలస: సీబీసీఎన్‌సీ ఆస్తులను పరిరక్షించేందుకు క్రైస్తవులంతా కలిసికట్టుగా ముందుకు రావాలని ఆ సంస్థ అధ్యక్షుడు వి.విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ఆంధ్రబాప్టిస్టు చర్చిలో 69వ మహా సభలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంస్థ నూతన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ హెచ్‌ఎస్‌ఎస్ పాల్, కార్యవర్గ సభ్యులు వై.జీవన్‌రావు, ప్రవీణ్, చర్చి అధ్యక్షుడు కె.కృపారావు ఉన్నారు.

22న ఓటర్ల జాబితా ప్రచురణ

- నరసన్నపేట ఆర్‌వో జయదేవి



మాట్లాడుతున్న జయదేవి

నరసన్నపేట: ఓటర్ల జాబితా సవరణ గడువు ముగిసిందని, వచ్చిన మేరకు దరఖాస్తులను పరిశీలించి ఓటు హక్కు కల్పించామని నరసన్నపేట ఆర్‌వో జయదేవి అన్నారు. ఈ నెల 22న ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని చెప్పారు. ఈ రోజు నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్తగా ఓటు హక్కు పొందే వారి పేర్లు జాబితాలో చేర్పుల్లో చేర్చుతామని ప్రకటించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిసెంబర్ 15 నుంచి జనవరి తొమ్మిదో తేదీ వరకూ ఫారం-6లు 508 వచ్చాయన్నారు. వీటిలో 50 రిజెక్టు చేశామని, 272 అనుమతించామని చెప్పారు. మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే ఫారం-7లు 186 రాగా 114 అనుమతించామన్నారు. ఫారం- 8లు 602 రాగా 210 అనుమతించామని, 22 రిజెక్టు చేశామని వివరించారు. మధ్య వయసు గల వారు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేస్తే విధిగా డోర్ నంబర్, అడ్రాస్ నమోదు చేయాలని సూచించారు. తహసీల్దారు ఎ.సింహాచలం, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజాపు అప్పన్న పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు వివేకానంద



పాతపట్నం: వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన స్వామి వివేకానందను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. సికాగోలో ఆయన చేసిన ప్రసంగం అందరినీ ఆలోచింపజేసిందని గుర్తు చేశారు. వివేకానంద జయంతిని కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు శుక్రవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



నరసన్నపేట డిగ్రీ కళాశాల ఆవరంలోని వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న సమరసతా వేదిక ప్రతినిధులు



బూర్జ: పెద్దపేట ఆర్డ్స్ సంస్థ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు



సారవకోట: అలుదు గ్రామంలో విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: కొత్తకోటవారివీధి వద్ద వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు



మెళియాపుట్టి: కరజాడలో వివేకానందుని విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రామస్తులు

ఘనంగా సంక్రాంతి సంబరాలు



పాతపట్నం: ముగ్గు వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: కొత్తూరులోని హోలీక్రాస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్న విద్యార్థులు

పాతపట్నం: సంక్రాంతి సందడి ఊరూరా ఆరంభమైందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే ముగ్గులు వేసి ఆకుట్టుకున్నారు. ప్రకృతి వ్యవసాయంతో కూడిన ఆకుకూరల ప్రదర్శన అందర్ని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెళియాపుట్టి జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, ఎంపీపీలు దొర సావిత్రమ్మ, రెడ్డి జ్యోతిలక్ష్మి, ఎ.వి.సురేష్, కొండాల అర్జునుడు, సవిరిగాన ప్రదీప్, బాలరాజు, పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విజయం సాధ్యం

- డీఈవో వెంకటేశ్వరరావు



ఆణిముత్యాలను సన్మానిస్తున్న డీఈవో వెంకటేశ్వరరావు తదితరులు

జలుమూరు: క్రమశిక్షణ, కఠోర శ్రమతో అనుకున్న విజయాన్ని సాధించగలమని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. విద్యతో సమాజ సంస్కరణ జరిగి తాను ఎన్నుకున్న లక్ష్యాలు సాధించగలరని చెప్పారు. చల్లవానిపేట విజ్ఞానదుర్గ హైస్కూల్‌లో పాఠశాల నుంచి మంచి విజయాలు సాధించిన ఆణిముత్యాల సన్మాన సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ప్రగడ మనోజ్ (ఐపీవోఎస్), భవిరి సంతోష్‌కుమార్ (ఐఆర్‌ఎస్), ప్రగడ రాజన్ (ఎమ్మెస్సీ ఆర్థో), ముద్దాడ మానస (ఎమ్మెస్సీ ఆర్థో), వైద్యులు కోరాడ హరి, యండ ఇందు, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ ఉద్యోగులు వెంకటేష్, వినోద్, వాన దేవిక, శాస్త్రవేత్తలు ప్రశాంతి, మహేష్‌లను సన్మానించారు. తొలుత సంక్రాతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యురాలు పొన్నాన భారతి, మండల వ్యవసాయ సలహాసంఘం అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చిరంజీవినాగ్



మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. కలివరం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు గురుగుబెల్లి గిరి, చిగురుపల్లి దశరథ, కూటికుప్పల సన్యాసిరావు, తమ్మినేని వేణు, బెండి గాంధీ, కంచరావు రమేష్, చేపాన కృష్ణ, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఏపీఎం కూర్మారావు, ఇన్‌చార్జి ఏపీవో రాము, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



కేక్ తినిపిస్తున్న రమేష్‌కుమార్



బైక్ ర్యాలీలో యువత

ఆమదాలవలస: మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేపల్లి రమేష్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆమదాలవలస, మెట్టక్కివలసలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేస్తానన్నారు.

15న కరవంజలో జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు



జాతర పోస్టర్ విడుదల చేస్తున్న గ్రామ పెద్దలు

జలుమూరు: మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీన కరవంజలో జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ జుత్తు నేతాజి శుక్రవారం తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ సందర్భంగా శ్రీకాశీ విశ్వేశ్వరస్వామివారి జాతరను పురస్కరించుకొని పోస్టర్ విడుదల చేశారు. పోటీల్లో మొదటి మూడుస్థానాల్లో నిలిచే వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు 94919 31314, 84999 44553, 94918 75161 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జుత్తు అప్పలనాయుడు, శ్రీను, చింతు సూర్యనారాయణ, రామారావు, సురేష్, ప్రసాద్, యర్రయ్య, శ్రీరాములు ఉన్నారు.

సరిహద్దులో తనిఖీలు ముమ్మరం

- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక



పాతపట్నం అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ రాధిక

పాతపట్నం: రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లో ఎలాంటి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా ముమ్మర తనిఖీలు చేయాలని చెక్ పోలీసులకు, పాతపట్నం సీఐ సాయికు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశించారు. శుక్రవారం రాత్రి పాతపట్నం అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అనుమానితులు సంచరిస్తున్నట్టు తెలిస్తే 100కు గాని, సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉంచుతున్నామన్నారు. ఎస్సై మహమ్మద్ యాసీన్ ఉన్నారు.

వసుంధర చెక్ పోస్టును..

మెళియా పుట్టి: మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని వసుంధర చెక్‌పోస్టును ఎస్పీ రాధిక తనిఖీ చేశారు. ఒడిశా నుంచి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. పలు వాహనాలను ఆమె స్వయంగా తనిఖీ చేశారు.

హెచ్ఐవీ రోగులకు ప్రత్యేక తనిఖీలు



ఏఆర్టీ సెంటర్లో రికార్డులు పరిశీలిస్తున్న అనూరాధ

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవీ రోగులకు వైరల్ లోడ్ (వైరస్ తీవ్రత) తెలుసుకొనేందుకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు వైద్యాధికారి ఎం.అనూరాధ చెప్పారు. ఈ పరీక్షలను ప్రతీ హెచ్ఐవీ రోగితో పాటు అనుమానం ఉన్నవారు సైతం చేయించుకోవాలని సూచించారు. స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు చేస్తున్న పరీక్షలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఏఆర్‌టీ కేంద్రం సిబ్బందికి పలు సూచనలు చేశారు. శుక్రవారం 60 మందికి పరీక్షలు చేసి వైరస్ తీవ్రతను తెలుసుకొని నమోదు చేశామన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ జయశ్రీ, ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ బి.అప్పలనాయుడు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్ ఉన్నారు.

నియోజకవర్గస్థాయి పోటీలకు పలు జట్లు అర్హత

సరుబుజ్జిలి: ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా నియోజకవర్గస్థాయి పోటీలకు వివిధ కేటగిరీల్లో పలు జట్లు అర్హత సాధించినట్లు ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. క్రికెట్‌లో సింధువాడ, కబడ్డీలో కొత్తకోట, బ్యాడ్మింటన్‌లో రొట్టవలస, వాలీబాల్‌లో కొండవలస టీములు నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హత సాధించాయన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

సారవకోట: ధర్మలక్ష్మీపురం సచివాలయ పరిధిలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ధర్మలక్ష్మీపురం, కుమ్మరిగుంట జట్లు తలపడగా.. ధర్మలక్ష్మీపురం విజేతగా నిలిచింది.

కొత్తూరు: మండలం నుంచి పలు జట్లు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీవో పావని తెలిపారు. మహిళల బాల్‌బ్యాడ్మింటన్‌లో దిమిలి, ఖోఖోలో మదనాపురం కబడ్డీలో సిరుసువాడ, పురుషుల బాల్‌బ్యాడ్మింటన్‌లో ఓండ్రుజోల, ఖోఖోలో గూనభద్ర, వాలీబాల్‌లో మదనాపురం, కబడ్డీలో కుద్దిగాం జట్లు ఎంపికైనట్టు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం చేరువ



మర్రివలసలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కృష్ణదాస్ తదితరులు

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- మర్రివలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

జలుమూరు: అర్హులకే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేశామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మర్రివలస, ఎస్టీ మాకివలస, జెమినివలస గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలిచి మరోసారి గెలిపించాలన్నారు. కాగా వంశధార కాలువపై వంతెన ఏర్పాటు చేయాలని గిరిజనులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే ఎస్టీ మాకివలస గ్రామం చుట్టూ రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని, ఓ ప్రైవేట్ వ్యక్తి రోడ్డును ఆక్రమించి సర్వే రాళ్లు వేశారని గిరిజనులతోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు బగ్గ లక్ష్మణరావు, పల్లి రమణ, సురవరపు సూర్నంనాయుడు ఎమ్మెల్యే కృష్ణదాస్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ రీసర్వే చేయించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని వైద్యానికి సహకరించాలని ఎస్టీ మాకివలసకు చెందిన బొంతు మంగమ్మ కోరగా.. విశాఖపట్నం వెళితే అక్కడ మంచి వైద్యం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, కె.హరిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రావాడ చందనబాబు, వెలమల అసిరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన తిలక్



స్పీకర్ తమ్మినేనిని సత్కరిస్తున్న పేరాడ తిలక్

ఆమదాలవలస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన పేరాడ తిలక్ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆమదాలవలసలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజకీయ విషయాలపై మాట్లాడారు. స్పీకర్‌ను దుశ్శాలువతో తిలక్ సత్కరించారు.

సంక్షిప్తంగా..

14 నుంచి సోమాలమ్మతల్లి వార్షికోత్సం

సరుబుజ్జిలి: పెద్దపాలెం సమీపంలోని దంతపురి క్షేత్రంలోగల సోమాలమ్మదుర్గాంబ అమ్మవారి ఆలయ 21 వార్షికోత్సవాన్ని ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్త మెండ సూర్యారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో భాగంగా 14న ముగ్గులు, సంగిడీ పోటీలు, పులివేషాలు, 15న కూచిపూడి నృత్యం, 16, 17న సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ఆమదాలవలస రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ సూరపునాయుడు అన్నారు. తోటాడ, గరిమెళ్లకొత్తవలస గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ యోజన, జనాధన్ ఖాతాలు, అటల్ పెన్షన్ యోజన వంటివి అర్హులు పొందాలని సూచించారు. ఏపీఎం పైడి కూర్మారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

36 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న చేయూత సభ్యులు

జలుమూరు: చేయూతతో నలుగురికి సహాయం అందించడం గొప్ప విషయమని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. శ్రీముఖలింగంలో వివేకానందుని జయంతిని పురస్కరించుకుని జలుమూరులో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. చేయూత గ్రూప్ సభ్యులు 36 మంది రక్తదానం చేశారు. సర్పంచ్ టి.సతీషకుమార్, ఎంపీటీసీ సభ్యుడు కె.హరిప్రసాద్, గ్రామ పెద్దలు బైరి బలరామ్, తర్ర బలరామ్, రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్య ఉన్నారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి



అప్పారావు (ఫైల్)

మెళియాపుట్టి: ఆటో ఢీకొవడంతో తీవ్రంగా గాయపడిన గోపీనాధపురం గ్రామానికి చెందిన వృద్ధుడు నగరంబెల్లి అప్పారావు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. డిసెంబర్ 28వ తేదీ సాయంత్రం గ్రామంలోని రోడ్డు సమీపంలో ఉన్న చెరువు వద్దకు అప్పారావు వెళ్తుండగా ఆటో అదుపు తప్పి ఢీకొట్టడంతో గాయపడ్డారు. కుటుంబ సభ్యులు తొలుత పర్లాఖిమిడిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించగా చికిత్స పొందుతూ చనిపోయారు. ఇదే విషయమై మృతుని భార్య నీలమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ముగిసిన కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ



మాట్లాడుతున్న కొమరవేల్

బూర్జ: పెద్దపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధనా స్థానంలో ఆరు రోజులు నిర్వహించిన కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కొమరవేల్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతులు ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు సర్టిఫికెట్లు, కొబ్బరిచెట్లు ఎక్కే యంత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంచాలకులు డాక్టర్ నారంనాయుడు, ప్రధానశాస్త్ర వేత్త బీవీకే భగవాన్, డాక్టర్ ఎస్.బి.వి చలపతిరావు, కేవీకే శాస్త్రవేత్త హరి కుమార్ పాల్గొన్నారు.

బెలమాంలో పారిశుద్ధ్య పనులు

ఆమదాలవలస రూరల్: బెలమాం పంచాయతీలో సర్పంచ్ కణుగుల కిశోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శుక్రవారం నిర్వహించారు. వీధుల్లో ఉన్న చెత్తపోగులను తొలగించారు. కాలువల్లో పూడికలను తీసి పరిశుభ్రం చేయించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు విరాళం

పొందూరు: స్థానిక ఎమ్మార్సీలో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మండల ఉపాధ్యాయ సంఘాల నేతలు శుక్రవారం రూ. 36,500 విరాళాన్ని సమకూర్చారు. ఈ మొత్తాన్ని ఎంఈవోలు పీవీ రామరాజు, పట్నాన రాజారావు చేతులు మీదుగా అందజేశారు. ఉపాధ్యాయ సంఘాలనేతలు పొందూరు అప్పారావు, మొగదాల రమణరావు, గండెం రామారావు, విజయ్‌కుమార్, గోపాలరావు ఉన్నారు.